అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
మంగళవారం 10, డిసెంబర్ 2024 | సంపుటి :02 | సంచిక :261 | పేజీలు :05

రాహుల్, ప్రియాంకతో సీతక్క భేటీ
02

రెండేళ్లలో ఎయిర్‌పోర్ట్

- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు
- కలిసి వినతిపత్రం అంధించిన ఎంపీ కడియం కావ్య

03

గోల్‌మాల్ !

- హనుమకొండ జిల్లాలో మూడు రైస్ మిల్లులకు అదనంగా ధాన్యం తరలింపు
- అక్రమంగా రైస్ మిల్లులకు చేరిన దాదాపు 45 వేలకు పైగా క్వింటాళ్ల ధాన్యం
- జిల్లా కలెక్టర్ ప్రావిణ్య క్షేత్రస్థాయి పరిశీలనలో వెల్లడి

- ఇతర రైస్ మిల్లులకు షిఫ్ట్ చేయాలని వెలువడిన ఉత్తర్వులు
- ఐదు రోజులైనా మొదలు కాని ధాన్యం షిఫ్ట్ ... తీవ్ర విమర్శలు
- డబ్బు చెల్లింపులు జరగక ధాన్యం అమ్మి న రైతుల ఆందోళన

రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపుల్లో నిబంధనలకు పాతర

02

రైతుల నుంచి మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు కేటాయించడంలో హనుమకొండ జిల్లాలో గోల్ మాల్ జరుగుతున్నట్లు తెలిసింది. కొన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలకు పాతరేస్తూ రైస్ మిల్లులకు అదనంగా దాన్యం తరలిస్తున్నట్లు సమాచారం. ఫలితంగా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన ధాన్యానికి ప్రభుత్వం ఇచ్చే బోనస్ ఏమో గాని అమ్మిన ధాన్యానికి సైతం చెల్లింపులు జరగకపోతుండడం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం రైస్ మిల్లులకు కేటాయించటంలో అక్రమార్కులకు అధికారులు సహకరిస్తున్నారా?, లేక పర్యవేక్షణ లోపం వల్ల ఇలా జరుగుతుందా? అనేది సర్వత్రా జిల్లాలో చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో రైతుల నుంచి అందిన ఫిర్యాదులతో రంగంలోకి దిగిన జిల్లా కలెక్టర్ రైస్ మిల్లులకు జరిగిన ధాన్యం కేటాయింపులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా మూడు రైస్ మిల్లులకు అదనంగా ధాన్యం చేరుకున్నట్లు ఆమె తనిఖీల ద్వారా వెల్లడైనట్లు తెలిసింది. ఈ క్రమంలో అదనంగా మూడు రైస్ మిల్లులకు చేరిన సుమారు 45 వేలకుపైగా క్వింటాళ్ల ఖరీఫ్ ధాన్యం నిలువలను ఇతర రైస్ మిల్లులకు షిఫ్ట్ చేయాలని ఉత్తర్వులు వెలువడి ఐదు రోజులైనా ధాన్యం షిఫ్ట్ ప్రారంభం కాకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఈ ధాన్యం షిఫ్ట్ అయితేనే దీన్ని అమ్మిన రైతులకు ప్రభుత్వం నుంచి చెల్లింపులు జరిగే అవకాశం ఉంది.

- అక్షరదర్బార్, హనుమకొండ

డీజిల్ మాఫియాపై

పోలీస్ ఎంక్వైరీ స్టార్ట్ .!

- డ్రైవర్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- దుకాణాదారులపై కొనసాగుతున్న విచారణ
- ఒక్కొక్కరుగా బయటికొస్తున్న బాధిత లారీ ఓనర్లు
- 22 మంది డ్రైవర్లు, ఐదుగురు కొనుగోలుదారులపై ఫిర్యాదు
- ఫోన్ పే ఆధారంగా కొనసాగుతున్న విచారణ

03

వామ్మో పులి!

- ములుగు జిల్లాలో సంచారం.. రాత్రి వేళ అరుపులు !
- వెంకటాపురం మండలంలో అడుగు జాడలు
- అలుబాక బోధాపురం సమీపంలో గుర్తింపు
- భయాందోళనలో స్థానికులు
- రంగంలోకి అటవీశాఖ అధికారులు
- రెండేళ్ల కింద భూపాలపల్లి జిల్లాలోనూ అలజడి
- ఇటీవలె పులి దాడిలో మహిళ మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు
- కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఘటన..

05

ముగిసిన

కోల్డ్ వార్.!

05

- కాటారం పోలీస్‌స్టేషన్ లో తెగిన పంచాయితీ
- శాంతించిన లోకల్ లారీ ఓనర్లు
- తిరిగి రోడ్డెక్కిన బొగ్గు లారీలు

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

- రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపుల్లో నిబంధనలకు పాతర
- హనుమకొండ జిల్లాలో మూడు రైస్ మిల్లులకు అదనంగా ధాన్యం తరలింపు
- అక్రమంగా రైస్ మిల్లులకు చేరిన దాదాపు 45 వేలకు పైగా క్వింటాళ్ల ధాన్యం
- జిల్లా కలెక్టర్ ప్రావిణ్య క్షేత్రస్థాయి పరిశీలనలో వెల్లడి
- ఇతర రైస్ మిల్లులకు షిఫ్ట్ చేయాలని వెలువడిన ఉత్తర్వులు
- ఐదు రోజులైనా మొదలు కాని ధాన్యం షిఫ్ట్... తీవ్ర విమర్శలు
- డబ్బు చెల్లింపులు జరగక ధాన్యం అమ్మిన రైతుల ఆందోళన

గోల్‌మాల్!

అక్షరదర్బార్, హనుమకొండ:

రైతుల నుంచి మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు కేటాయించడంలో హనుమకొండ జిల్లాలో గోల్ మాల్ జరుగుతున్నట్లు తెలిసింది. కొన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలకు పాతరేస్తూ రైస్ మిల్లులకు అదనంగా దాన్యం తరలిస్తున్నట్లు సమాచారం. ఫలితంగా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన ధాన్యానికి ప్రభుత్వం ఇచ్చే బోనస్ ఏమోగాని అమ్మిన ధాన్యానికి సైతం చెల్లింపులు జరగకపోతుండడం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం రైస్ మిల్లులకు కేటాయించటంలో అక్రమార్కులకు అధికారులు సహకరిస్తున్నారా?, లేక పర్యవేక్షణ లోపం వల్ల ఇలా జరుగుతుందా? అనేది సర్వత్రా జిల్లాలో చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో రైతుల నుంచి అందిన ఫిర్యాదులతో రంగంలోకి దిగిన జిల్లా కలెక్టర్ రైస్ మిల్లులకు జరిగిన ధాన్యం కేటాయింపులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా మూడు రైస్ మిల్లులకు అదనంగా ధాన్యం చేరుకున్నట్లు ఆమె తనిఖీల ద్వారా వెల్లడైనట్లు తెలిసింది. ఈ క్రమంలో అదనంగా మూడు రైస్ మిల్లులకు చేరిన సుమారు 45 వేలకుపైగా క్వింటాళ్ల ఖరీఫ్ ధాన్యం నిలువలను ఇతర రైస్ మిల్లులకు షిఫ్ట్ చేయాలని ఉత్తర్వులు వెలువడి ఐదు రోజులైనా ధాన్యం షిఫ్ట్ ప్రారంభం కాకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఈ ధాన్యం షిఫ్ట్ అయితేనే దీన్ని అమ్మిన రైతులకు ప్రభుత్వం నుంచి చెల్లింపులు జరిగే అవకాశం ఉంది.

- నిబంధనలకు చెల్లు

రైతుల నుంచి మద్దతు ధరతో ఖరీఫ్ ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం హనుమకొండ జిల్లాలోని గ్రామాల్లో కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఆయా కేంద్రంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించేందుకు పౌరసరఫరాల శాఖ అధికారులు రైస్ మిల్లులను ఎంపిక చేశారు. ఆయా రైస్ మిల్లుకు చేర్చాల్సిన ధాన్యం నిల్వల వివరాలను కూడా అధికార యంత్రాంగం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు అందజేసింది. ఈ మేరకే కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాల్సి ఉంది. అయితే ఈ జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా కొనుగోలు కేంద్రాల నుంచి మూడు రైసుమిల్లులకు అదనంగా సుమారు 45 వేలకుపైగా క్వింటాళ్ల ధాన్యం తరలిపోయినట్లు తెలిసింది. దీంతో ఇక్కడ సమస్య ఉత్పన్నమైంది. ప్రభుత్వం తమకు జరిపిన కేటాయింపుల కంటే ఎక్కువ ధాన్యం రావడం వల్ల సదరు మూడు రైసు మిల్లుల నిర్వాహకులు అదనంగా దిగిన ధాన్యానికి సంబంధించి రైస్ మిల్లర్లు యాక్సెప్టెన్సీ తెలపలేని పరిస్థితి ఏర్పడింది. ఈ యాక్సెప్టెన్సీ లేకపోతే ధాన్యం విక్రయించిన రైతులకు ప్రభుత్వం నుంచి చెల్లింపులు జరగవు. దీంతో మూడు రైస్ మిల్లుల్లో అదనంగా దిగిన ధాన్యం రైతులు తమకు చెల్లింపులు జరగడంలేదని కొద్ది రోజుల క్రితం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ ధాన్యం విలువ ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం రూ.10.50 కోట్లపైనే ఉంటుంది.

- కలెక్టర్ సీరియస్

చెల్లింపులు జరగటం లేదనే రైతుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య క్షేత్రస్థాయిలో ధాన్యం కేటాయింపులను కొద్ది రోజుల క్రితం పరిశీలించారు. మిల్లులో తనిఖీల ద్వారా మూడు రైస్ మిల్లులకు అదనంగా ధాన్యం చేరినట్లు ఆమె గుర్తించారని తెలిసింది. కమలాపురం మండలంలోని శ్రీశైలం మల్లన్న రైస్ మిల్లుకు సుమారు 29 వేలు, శాయంపేట మండలం గట్లకానిర్తి గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహ రైస్ మిల్లుకు సుమారు 10,000, నడికుడ మండలం వెంకటేశ్వర్ల పల్లె గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర మోడ్రన్ రైస్ మిల్లుకు సుమారు 7వేల క్వింటాళ్ల ధాన్యం అదనంగా దిగినట్లు జిల్లా కలెక్టర్ పరిశీలన తర్వాత వెల్లడైనట్లు సమాచారం. ఈ నేపథ్యంలో సదరు మూడు రైసు మిల్లుల్లో అదనంగా దిగిన దాదాపు 45 వేలకుపైగా క్వింటాళ్ల ధాన్యాన్ని ఇదే జిల్లాలోని మరో ఐదు రైస్ మిల్లులకు షిఫ్ట్ చేయాలని తాజాగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఉత్తర్వులు విడుదల చేసినట్లు తెలిసింది. ఈ ఉత్తర్వులు విడుదలై ఐదు రోజులైనా ఆ మూడు రైస్ మిల్లుల నుంచి అదనపు ధాన్యం షిఫ్ట్ చేయడం ఇప్పటివరకు మొదలు కాలేదని సమాచారం. దీంతో జిల్లాలో ధాన్యం కేటాయింపుల్లో అసలు ఏం జరుగుతుందనేది చర్చనీయమైంది. నిబంధనల విరుద్ధంగా రైస్ మిల్లులకు ధాన్యం పంపిన కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, తమకు కేటాయించిన నిలువల కంటే అదనంగా ధాన్యం దింపుకున్న రైస్ మిల్లుల యజమానులపైనా ఎలాంటి చర్యలు ఉంటాయి అనేది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. అయితే మూడు మిల్లుల్లో అదనంగా దిగిన ధాన్యం నిల్వలు సదరు మిల్లుల్లోనే ప్రభుత్వం ఉంచే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయని, ప్రయత్నాలు సఫలీకృతం కూడా కావచ్చని తెలిసింది.

రాహుల్, ప్రియాంక గాంధీతో మంత్రి సీతక్క భేటీ

కాంగ్రెస్ అగ్రనేతలను మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి

అక్షరదర్బార్, న్యూఢిల్లీ : కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క భేటీ అయ్యారు. మంగళవారం పార్లమెంట్ ఆవరణలో ఎంపీలిద్దరినీ మర్యాదపూర్వకంగా కలిశారు. వయనాడ్ ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ప్రియాంక గాంధీని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా తెలంగాణలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, అమలవుతున్న సంక్షేమ పథకాలను రాహుల్ గాంధీకి సీతక్క వివరించారు.

స్ట్రాంగ్ రూంలను పరిశీలించిన కలెక్టర్

అక్షరదర్బార్, హనుమకొండ: వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని గోదాములలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు (ఈవీఎంలు) భద్రపరిచిన స్ట్రాంగ్ రూంలను హనుమకొండ కలెక్టర్ పీ ప్రావీణ్య అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మంగళవారం తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా కలెక్టర్ ఈవీఎం స్ట్రాంగ్ రూములను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద భద్రత చర్యలు పటిష్టంగా ఉండాలని, నిరంతరం సీసీ కెమెరాలు నిఘాలో పర్యవేక్షణ ఉండాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డీవో రాథోడ్ రమేష్, ఇతర అధికారులతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ.వి. శ్రీనివాస్ రావు, శ్యాంసుందర్, సయ్యద్ ఫైజుల్లా పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూంను పరిశీలించిన కలెక్టర్ ప్రావీణ్య

అదానీ అవినీతిపై విచారణ జరిపించాలి

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు

హనుమకొండ కాళోజీ సెంటర్ లో ధర్నా

అక్షరదర్బార్, హనుమకొండ : గౌతమ్ అదానీ అవినీతిపై న్యాయ విచారణ జరిపించాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ సీపీఐ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో కాళోజీ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి మాట్లాడుతూ.. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం, దేశంలోని ప్రజా సంపదను కొల్లగొడుతున్న కార్పొరేట్ శక్తులతో అంటగాగుతున్నదని విమర్శించారు. సామాన్య ప్రజల కొనుగోలు శక్తి పెరగడానికి ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని మండిపడ్డారు. మణిపూర్ లో ప్రతి రోజూ హింసాత్మక ఘటనలు జరుగుతున్నా ప్రధాని నోరుమెదపడం లేదని, తక్షణమే మణిపూర్ ముఖ్యమంత్రిని భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో కేవలం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ పేద, మధ్య తరగతి ప్రజల ప్రయోజనాలను గాలికొదిలేస్తున్నట్లు దుయ్యబట్టారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ దితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

డీజిల్ మాఫియాపై

పోలీస్ ఎంక్వైరీ!

- డ్రైవర్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- దుకాణాదారులపై కొనసాగుతున్న విచారణ
- ఒక్కొక్కరుగా బయటికొస్తున్న బాధిత లారీ ఓనర్లు
- 22 మంది డ్రైవర్లు, ఐదుగురు కొనుగోలుదారులపై ఫిర్యాదు
- ఫోన్ పే ఆధారంగా కొనసాగుతున్న విచారణ
- 'అక్షరదర్బార్' ఎఫెక్ట్

అక్షర దర్బార్, కాటారం : కాటారం మండలంలోని గంగారం ఎక్స్రోడ్డు కేంద్రంగా జరిగిన రూ.కోటి డీజిల్ దందా వ్యవహారంపై పురోగతి వస్తుంది. తమ డ్రైవర్లను మచ్చిక చేసుకుని గంగారం ఎక్స్రోడ్డు వద్ద కొందరు దుకాణాదారులు సగం రేటుకు డీజిల్ కొనుగోలు అక్రమార్జనకు పాల్పడినట్లు బాధిత బొగ్గు లారీ కాంట్రాక్టర్లు భూపాలపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. సుమారు రూ.కోటి మేర తమ వాహనాల్లోని డీజిల్ ను అడ్డదారిలో దొంగలించి ఫ్రాడింగ్ కు పాల్పడ్డారని వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని భూపాలపల్లికి చెందిన బొగ్గు లారీల కాంట్రాక్టర్లు ఫోన్ పే, ప్రత్యక్ష సాక్షుల ఆధారాలతో సహా భూపాలపల్లి పోలీసుల ముందు పొందుపర్చినట్లు తెలుస్తోంది. దీనిపై విచారణ చేపడుతున్న పోలీసులు సంబంధిత డ్రైవర్లను అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారణ చేపట్టగా డ్రైవర్లు నిజనిజాలు పోలీసులకు చెప్పినట్లుగా తెలుస్తుంది. గంగారం ఎక్స్రోడ్డు ,కొయ్యూరు,మేడిపల్లి,చెల్పూర్ ప్రాంతాలకు చెందిన కొందరు దుకాణాదారు వ్యక్తులు తమని మచ్చిక చేసుకుని మాఫియాలో దింపినట్లుగా డ్రైవర్లు పోలీసుల ఎదుట వాపోయినట్లుగా తెలుస్తోంది. డీజిల్ మాఫియాపై విచారణను వేగవంతం చేస్తున్న పోలీసులు రేపో, మాపో పూర్తి స్థాయిలో కేసుపై పట్టు సాధించి నిందితులను వెల్లడించే అవకాశాలున్నాయి.

– ఫోన్ పే ఆధారంగా కేసులో పురోగతి

భూపాలపల్లికి చెందిన కాంట్రాక్టర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపడుతున్న క్రమంలో ఫోన్ పే లావాదేవీల కారణంగా కీలకమైన ఆధారాలు లభించినట్లు విశ్వసనీయ సమాచారం. గంగారం ఎక్స్ రోడ్డు గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు, కొయ్యూరు, చెల్పూర్ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు డీజిల్ మాఫియాను పెంచి పోషించినట్లుగా

04 జనరల్ న్యూస్
శనివారం
07.12.2024
www.aksharadarbar.com

రూ.కోటి డీజిల్
మాఫియా..!

- లారీ డ్రైవర్లను మచ్చిక చేసుకుని సగం రేటుకే డీజిల్ కొనుగోలు
- సుమారు రూ.కోటి మేర డీజిల్ అక్రమ వ్యాపారం
- ఎక్స్ రోడ్డు కేంద్రంగా బెల్ట్ షాపుల నిర్వాహకుల నిర్వాకం
- పోలీసులకు ఫిర్యాదు చేసిన ట్రాన్స్ పోర్టు ఓనర్లు

- రూ.కోటి మేర డీజిల్ మాఫియా

- డీజిల్ దందాపై పోలీసులకు ఫిర్యాదు

07 Dec 2024 - Page 4
https://www.aksharadarbar.com/epaper/clip/8286

ఫోన్ పే లావాదేవీల ద్వారా పక్కా సాక్ష్యాలతో గుర్తించినట్లు తెలిసింది. ఈ డీజిల్ మాఫియాలో మొత్తంగా 22 మంది బొగ్గు లారీ డ్రైవర్లను భూపాలపల్లి పోలీసులు అదుపులోకి తీసుకోగా అందులో పూర్తి సాక్ష్యాధారాలతో పట్టుబడిన 10 మందిపై కేసు నమోదు కాగా మిగతా డ్రైవర్లపై ఇంకా విచారణ జరుగుతున్నది. ఈక్రమంలో డ్రైవర్ల నుండీ డీజిల్ ను కొనుగోలు చేసిన కొనుగోలుదారుల సంఖ్య పెరిగే అవకాశాలుండగా రెండు రోజుల్లో పూర్తి స్థాయిలో పోలీసులు వెల్లడించనున్నారు. ముఖ్యంగా గంగారం ఎక్స్ రోడ్డు ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి ఈ డీజిల్ మాఫియాలో కీలకమైన వ్యక్తిగా పోలీసులు భావిస్తున్నారు. ఇతగాడు వయస్సు చిన్నదైన తన షాపు దగ్గర నిత్యం 10 నుండి 20 లారీలు ఆగుతాయని డీజిల్ మాఫియాలో ఆరితేరిన వ్యక్తిగా పోలీసులు ప్రాథమిక విచారణలో గుర్తిస్తున్నట్లుగా సమాచారం.

మాట్లాడుతున్ ఆర్సీవో రాజ్ కుమార్

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

వరంగల్ ఆర్సీవో రాజ్ కుమార్

అక్షర దర్బార్, దుగ్గొండి: ప్రభుత్వ గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ రాజ్ కుమార్ అన్నారు. మంగళవారం గిన్నిబావి మహాత్మ జ్యోతిబాపూలే బీసీ బాలుర రెసిడెన్షియల్ గురుకులాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భోజనశాలను పరిశీలించి పరిసరాల పరిశుభ్రత పాటించాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు అందించే భోజనం వసతులపై ఆరా తీశారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

తెలంగాణ తల్లికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

తెలంగాణ తల్లి చిత్ర పటానికి పాలాభిషేకం

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం తెలంగాణ తల్లి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పరకాల, నడికూడ మండల అధ్యక్షులు చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి, చంద్ర మౌళి, మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకోవడం కోసం తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకుంటే కాంగ్రెస్ పార్టీ దానిని అవమానిస్తూ కాంగ్రెస్ గుర్తును పోలిన విగ్రహాన్ని ఏర్పాటు చేయటం తెలంగాణ వాదానికి ద్రోహం చేయటమే అని అన్నారు. కార్యక్రమంలో పరకాల కౌన్సిలర్లు దామెర మొగిలి, చందుపట్ల సుజాత సాయి తిరుపతి రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు దుంపేటి నాగరాజు, హమిద్ రాజా, ఆముదాల పెల్లి అశోక్ గౌడ్, పంచగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రెండేళ్లలో ఎయిర్ పోర్ట్

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

అక్షరదర్బార్, న్యూఢిల్లీ : మామునూరు ఎయిర్ పోర్ట్ పనులు త్వరగా ప్రారంభించాలని కేంద్ర పౌర విమానయనశాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడుని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు. ఈమేరకు మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. మామునూరు విమానాశ్రయం పనులు త్వరితగతిన పూర్తి చేయాలనిచ భవిష్యత్ అవసరాల కోసం రెండేళ్లలో ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి రామ్మోహన్ నాయుడు రెండు సంవత్సరాల్లో విమానాల రాకపోకలు ప్రారంభం అయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అందుకు ఎంపీ కేంద్రమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

స్థానికులకే ఉద్యోగాలివ్వాలి

- కోచ్ ఫ్యాక్టరీతోపాటు డివిజన్ ఏర్పాటును త్వరగా చేపట్టాలి
- ఫాతిమా బ్రిడ్జి త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి
- మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్
- కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు వినతిపత్రం అందజేత

వినతిపత్రం ఇస్తున్న వినయ్ భాస్కర్

అక్షరదర్బార్, కాజీపేట: కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఢిల్లీలో మంగళవారం ఎంపీ వద్దిరాజ్ రవిచంద్ర, ఇతర నాయకులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు, రైల్వే డివిజన్‌తో పాటు ఇతర పెండింగ్ డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. 60 ఏండ్ల స్వరాష్ట్ర స్వప్నం ఎలాగో.. 40 ఏండ్ల కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల కల అన్నారు. కాజీపేట రైల్వే జంక్షన్‌ను డివిజన్ స్థాయికి త్వరగా అప్ గ్రేడ్ చేయాలని, కాజీపేట రైల్వేస్టేషన్‌లో కొన్ని రైళ్లు హాల్ట్ జరగాలని, ప్లాట్ ఫామ్స్ పెంచాలని, ఎక్కువ బడ్జెట్ కేటాయించాలని కోరారు. వరంగల్‌లోని రైల్వే స్టేడియాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. కాజీపేట ఐటీఐ కాలేజీ విద్యార్థులకు స్థానికంగా అప్రెంట్‌షిప్ కల్పించాలని కోరారు. చిరు వ్యాపారులకు వెండింగ్ జోన్లు కట్టించాలని, బోడగుట్ట ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని, నిర్మాణంలో ఉన్న ఫాతిమా బ్రిడ్జి త్వరగా పూర్తి అయ్యేలా రైల్వేశాఖ చర్యలు తీసుకోవాలని కోరారు.

నిజాయతీగా ప్రజలకు సేవలందించాలి

భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : నూతనంగా ఉద్యోగం సాధించిన కానిస్టేబుళ్లు అంకితభావంతో, నిజాయితీగా విధులు నిర్వర్తించి ప్రజలకు సేవలు అందించాలని భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో 9 నెలల బేసిక్ శిక్షణను పూర్తి చేసుకుని జిల్లాకు వచ్చిన పోలీసు కానిస్టేబుళ్లతో ఎస్పీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగం అనేది నిత్యం ఒత్తిడితో కూడుకున్న ప్రొఫెషన్ అని, ప్రతికూల పరిస్థితుల్లో కూడా ఉద్యోగం చేయాల్సి ఉంటుందని అన్నారు. జిల్లా నుండి పోలీస్ శాఖకు మొత్తం 52 మంది అభ్యర్థులు ఎంపికయ్యారని తెలిపారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, రిజర్వ్ ఇన్ స్పెక్టర్లు నగేష్, రత్నం, కిరణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

మహదేవ పూర్ లో క్రీడలను ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ విజయలక్ష్మి

క్రీడాకారులతో కరచాలనం చేస్తున్న ఎంపీడీవో అరుందతి

పరకాలలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మున్సిపల్ చైర్ పర్సన్ అనిత

క్రీడలతో శారీరక దృఢత్వం

- జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి
- అట్టహాసంగా సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం
- హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు

అక్షర దర్బార్, మహాదేవపూర్ : క్రీడలు శారీరక మానసిక దృఢత్వానికి ఎంతో ఉపయోగపడతాయని భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి ఎంతగానో ఉపయోగపడతాయని, గ్రామస్థాయి నుండి మండల స్థాయి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయికి ఈ పోటీలు నిర్వహించబడతాయని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వీరభద్రం, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంఈఓ ప్రకాష్ బాబు, డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ, పిఎసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ రాణి బాయి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు పాల్గొన్నారు.

క్రీడలతోనే నైపుణ్యత వెలికితీత

జిల్లా యువజన క్రీడా అధికారిని సత్యవాణి

అక్షర దర్బార్, దుగ్గొండి: గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు క్రీడా పోటీలు ఎంతగానో దోహదపడతాయని జిల్లా యువజన క్రీడా అధికారిని సత్యవాణి అన్నారు. మంగళవారం మండలంలోని గిర్నిబావిలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర బిసి రెసిడెన్షియల్ పాఠశాల ఆవరణలో సీఎం కప్ పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా సత్యవాణి హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యవాణి మాట్లాడుతూ.. క్రీడల్లో రాణిస్తేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో గురుకులాల ఆర్సీవో రాజ్ కుమార్, ఎంపీడీవో అరుంధతి, ఎంపీఓ శ్రీధర్ గౌడ్ ఎంఈఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

క్రీడాకారులకు టీషర్ట్స్ అందజేత

గిర్నిబావి గురుకుల పాఠశాలలో జరుగుతున్న సీఎం కప్ క్రీడల్లో పాల్గొన్న చాపలబండ గ్రామానికి చెందిన క్రీడాకారులకు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి రూ.పదివేల విలువచేసే టీ-షర్టులను అందించగా ఎంపీడీవో అరుందతి పంపిణీ చేశారు.

'సీఎం కప్' ను ప్రారంభించిన పరకాల మున్సిపల్ చైర్ పర్సన్

రాష్ట్రస్థాయిలో పరకాలకు ప్రథమ స్థానం రావాలి

మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ

అక్షర దర్బార్, పరకాల : పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో సీఎం కప్-2024 క్రీడల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ హాజరై మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కప్ క్రీడల్లో విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీల్లో పరకాలకు ప్రథమ స్థానం తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయ పాల్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ సుష్మ , పరకాల సబ్ ఇన్స్పెక్టర్ శివకృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్స్ మడికొండ సంపత్ కుమార్, నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్, ఎంఈఓ రమాదేవి , హెచ్ఎం గౌస్ పాల్గొన్నారు.

పరకాలలో క్రీడలను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ

పిడిఎస్ బియ్యం పట్టివేత

25 క్వింటాల బియ్యం, ట్రాలీ ఆటో సీజ్

అక్షర దర్బార్, నర్సింహులపేట : నర్సింహుల పేట మండలంలోని పెద్ద నాగారం శివారులో అక్రమంగా పీడీఎస్ బియ్యం తరలిస్తున్న వాహనాన్ని పట్టుకుని సీజ్ చేసినట్లు ఎస్సై సురేష్ తెలిపారు. మంగళవారం వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ట్రాలీ ఆటోలో పీడీఎఫ్ బియ్యం తరలిస్తున్నట్లు గుర్తించి మూడు నరేష్, జాటోత్ సురేష్ పై కేసు నమోదు చేసినట్లు ఆటో, బియ్యాన్ని సీజ్ చేసినట్లు ఎస్సై సురేష్ తెలిపారు

పీడీఎస్ బియ్యం తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్న పోలీసులు

కంబాలపల్లి పాఠశాలకు పూర్వ విద్యార్థుల సాయం

అక్షర దర్బార్, మహబూబాబాద్ : మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1986- 87 బ్యాచ్ పూర్వ విద్యార్థి , ఉపాధ్యాయుడు రామ సహాయం శ్రీధర్ రెడ్డి పదోతరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల సందర్భంగా సాయంత్రం వేళ స్నాక్స్ కోసం రూ. పదివేలు విరాళంగా మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా హెచ్.ఎం రమేష్ బాబు, పూర్వ విద్యార్థి, ఉపాధ్యాయుడు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుపై దృష్టి కేంద్రీకరించి కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మేకల కృష్ణయ్య, బొక్క వెంకట రెడ్డి బెల్లం కొండ యాకయ్య రాచకొండ రమేష్ ఉపాధ్యాయులు విష్ణువర్ధన్,సోహెన్ బీ ,కాసం శ్రీనివాసరావు, వి తిరుపతి శిభరాణి అల్లి సతీష్ కుమార్,సోమేశ్వర్ ఝాన్సీ ,మల్లారెడ్డి, యుగంధర్,కవిత పాల్గొన్నారు.

విరాళం అందజేస్తున్న దాత రామసహాయం శ్రీధర్ రెడ్డి

రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలి

కమిషనర్ కు లేఖ పంపిన డీవైఎఫ్ఐ నేత తిరుపతి

అక్షర దర్బార్, పరకాల: రైతులను, ప్రభుత్వం ను మోసం చేస్తున్న హనుమకొండ జిల్లాలోని శాయంపేట మండలం గట్లకానిపర్తి లక్ష్మీ నరసింహ, కమలాపురం మండలంలోని శ్రీశైలం మల్లన్న, వీరభద్ర తో పాటు గతంలో సీఎంఆర్, ఎగగొట్టిన లక్షల రూపాయలు బకాయిలున్నా, ప్రభుత్వానికి చెల్లించకుండా మోసం చేస్తున్న రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్ ను లేఖ పంపారు. గతంలో రబీ, ఖరీఫ్ సీజన్ లో సిఎంఆర్ బకాయిలు చెల్లించని రైస్ మిల్లులపై ఆర్ఆర్ యాక్ట్ ద్వారా ఆస్తులను వేలం పెట్టాల్సింది పోయి ఇప్పటివరకు అది జరగడం లేదని, గట్ల కనపర్తి లక్ష్మీనరసింహ మిల్లు కు పరిమితికి మించి ధాన్యం నిల్వలు ఉన్నాయని, 75 ఎసికెలకు అగ్రిమెంట్ చేసుకుని 35 లక్షల పెండింగ్ లో ఉన్న ధాన్యం సరఫరా చేస్తున్నారని, కమలాపురం మండలంలో ఉన్న రెండు రైస్ మిల్లులకు కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నా ధాన్యం పంపిణీ చేస్తున్నారని, గతంలో డిపాల్టర్ ఉన్న రైస్ మిల్లర్లకు ధాన్యం పంపించడం జిల్లా అధికారులు ఉద్దేశపూర్వకంగానే పంపిస్తున్నారని దాంతో అనేక అనుమానాలు తావిస్తుందని, ఇప్పటికే రైతుల ధాన్యాన్ని తరుగు పేరుతో తీసుకోవడం, సకాలంలో డబ్బులు అందించకపోవడంతో రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, రైతులను ప్రజలను మోసం చేస్తున్న మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఓ, చిరంజీవి నాయకులు పాణి సంజయ్, కిరణ్, రాము, సంతోష్ పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్ షిప్ లను విడుదల చేయాలి

ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్

అక్షర దర్బార్, నర్సంపేట : మూడేళ్లుగా పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ లను వెంటనే విడుదల చేయాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ డిమాండ్ చేశారు మంగళవారం నర్సంపేట పట్టణంలో స్కాలర్ షిప్ లు, ఫీజు రియంబర్స్ మెంట్ చెల్లించాలంటూ విద్యార్థులు నిరసన తెలిపారు. ప్రభుత్వ ఫీజులు చెల్లించక విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నరని, ఉన్నత విద్య అభ్యసించలేని పరిస్థితి నెలకొందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం శీతాకాల అసెంబ్లీ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 8303 కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో కావ్య రచన రమ్య భాగ్యశ్రీ భవిత సుజాత ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు

కరెంటు షాక్ తో మూగజీవాలు మృతి

అక్షర దర్బార్,మహాదేవపూర్ :మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన మేసినేని రవీందర్ రావు, కోరిపల్లి కిషన్ రావుకు చెందిన దుక్కిటెద్దు, ఆవు కరెంట్ షాక్ తో మృతి చెందాయి. మండలంలోని డబల్ బెడ్ రూమ్ కాలనీలో ఉన్న 33 కెవి లైన్ ట్రాన్స్ ఫార్మర్ అతి తక్కువ ఎత్తులో ఉండటం దానికి తోడు దాని చుట్టూ రక్షణ లేకపోవడంతో మూగజీవాలకు కరెంట్ షాక్ తగిలి మృతి చెందుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దుక్కుటెద్దు, ఆవు విలువ సుమారు రూ.లక్షా యాభైవేలు ఉంటుందని రైతులు తెలిపారు. ప్రభుత్వం నష్ట పరివారం అందించాలని కోరారు.

వామ్మో పులి!

- ములుగు జిల్లాలో సంచారం.. రాత్రి వేళ అరుపులు !
- వెంకటాపురం మండలంలో అడుగు జాడలు
- అలుబాక బోధాపురం సమీపంలో గుర్తింపు
- భయాందోళనలో స్థానికులు
- రంగంలోకి అటవీశాఖ అధికారులు
- రెండేళ్ల కింద భూపాలపల్లి జిల్లాలోనూ అలజడి
- ఇటీవలె పులి దాడిలో మహిళ మృతి.. మరొకరికి తీవ్రగాయాలు
- కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఘటన..

అక్షరదర్బార్, ములుగు: ములుగు జిల్లాలో పెద్ద పులి సంచారం కలకలం రేపుతోంది. నూగూరు వెంకటాపురం మండలం అలుబాక శివారులో పెద్దపులి సంచరించిన ఆనవాళ్లు స్థానికులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. అలుబాక బోధాపురం సమీపంలో తోటలకు వెళ్లే దారిలోని గోదావరి పాయలో కొందరు స్థానికులు పెద్దపులి అడుగులను గుర్తించారు. భయపడిపోయి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన ఫారెస్ట్ అధికారులు అలుబాక బోధాపురం శివారులోని అడుగులను పరిశీలించి అవి పెద్దపులి అడుగులేనని నిర్ధారించినట్లు సమాచారం. గోదావరి తీర ప్రాంతంలో కొంతమంది రైతులు పుచ్చతోటలు సాగు చేస్తున్నారు. సోమవారం రాత్రి తోటల వద్ద పడుకున్న సమయంలో పెద్ద పులి అరుపులు వినిపించినట్లు స్థానిక రైతులు చెబుతున్నారు. పెద్దపులి జాడ దొరికే వరకు పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడ ఎలాంటి ఆనవాళ్లు కనిపించినా వెంటనే సమాచారం అందించాలని అటవీశాఖ అధికారులు సూచిస్తున్నారు. గతంలోనూ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం, పలిమెల మండలాల్లో పులి అడుగులు కనిపించాయి. ఓ ఆవును కూడా వేటాడినట్టు అధికారులు గుర్తించారు. మల్హర్ మండలం కిషన్‌రావుపల్లి సమీపంలోని అడవుల్లోనూ పులి సంచరించిన ఆనవాళ్లను అటవీశాఖ అధికారులు గుర్తించారు. భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, ములుగు జిల్లాల సరిహద్దు అడవిలో పులి అడుగులు కన్పించిన సంగతి తెలిసిందే.

ఎటు వైపు వెళ్లింది ?

వెంకటాపురం మండలం అలుబాక శివారు అటవీ ప్రాంతంలో కనిపించిన పెద్దపులి అడుగులను బట్టి.. అది ఎటువైపు వెళ్లి ఉంటుందోనని అటవీశాఖ అధికారులు ఆరా తీస్తున్నారు. పెద్దపులి ఆచూకీని కనుగొనే ప్రయత్నాలు మొదలు పెట్టారు. జనావాసాల్లోకి ప్రవేశిస్తే ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. దీంతో పులి ఆచూకీ కనిపెట్టేందుకు శ్రమిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా.. అధికారులు పశువుల కాపరులతో పాటు పరిసర ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. పెద్దపులి సంచారం తరచూ కలకలం రేపుతుండగా.. ఇప్పుడు మరోసారి అదే భయం జనాలకు పట్టుకుంది. చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే జంకాల్సిన పరిస్థితి నెలకొంది.

ఇటీవల పులి దాడిలో మహిళ మృతి..

తెలంగాణలోని అటవీ ప్రాంతాల్లో కొద్దిరోజులుగా పులులు హల్ చల్ చేస్తున్నాయి. ముఖ్యంగా.. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో వరుసగా పంజా విసురుతున్నాయి. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం గన్నారం గ్రామంలో గత నెల తన పత్తి చేనులో పనిచేస్తున్న యువతిపై అడవిలో నుంచి వచ్చిన పులి ఒక్కసారిగా దాడి చేసిన సంగతి తెలిసిందే. తీవ్ర గాయాలైన యువతిని దవాఖానకు తరలిస్తుండగానే ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటన జరిగిన వారం రోజులకే సిర్పూర్ (టీ) మండలం దుబ్బగూడకు చెందిన రైతు సురేష్‌పై గత నెల 30న పులి దాడి చేయడం కలకలంరేపింది. పొలంలో పనిచేస్తుండగా ఒక్కసారిగా దాడిచేసింది. తీవ్రగాయాలుగా చికిత్స పొందుతూ ప్రాణాలు దక్కించుకున్నారు. స్థానికుల ఆందోళన నేపథ్యంలో ఫారెస్ట్ అధికారులు కాగజ్‌నగర్ కారిడార్‌లో పులి కోసం వేట సాగిస్తున్నారు. ఈక్రమంలోనే ములుగు జిల్లాలో పులి అడుగు జాడలు కనిపించడం తీవ్ర చర్చనీయాంశమవుతోంది. పొరుగు రాష్ట్రాల నుంచి పులులు తెలంగాణలోకి వలస వస్తున్నట్లు గోదావరి దాటి మహారాష్ట్ర, ఛత్తీసగఢ్ అభయారణ్యాల నుంచి సరిహద్దు జిల్లాల్లోకి ప్రవేశిస్తున్నట్లు తెలుస్తోంది.

భూపాలపల్లిలో జీఎం సెక్యూరిటీ పర్యటన

భూ అక్రమణలతో పాటు పలు అంశాల పై చర్చ

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జిఎం సెక్యూరిటీ(కార్పొరేట్) లక్ష్మీనారాయణ, భూపాలపల్లి ఏరియా జీఎం రాజేశ్వరరెడ్డి భూపాలపల్లి ఏరియాలో పర్యటించారు. ఎస్టేట్ సమస్యలు , భూ ఆక్రమణల గురించి అదే విధంగా క్వార్టర్స్ వివరాలు సాప్ లో ఎంట్రీ చేయడం గురించి చర్చించినట్లు సింగరేణి యాజమాన్యం ప్రకటించింది. అనంతరం భూపాలపల్లి ఓసిపి-3 నీ సందర్శించి కోల్ యార్డ్ ను పరిశీలించారు. డీజిల్ బంక్ ని పరిశీలించారు. ఓసి-3 చెక్ పోస్ట్, వీటిఎస్ ,కే టి కే 5వ గని, ఓసిపి-2, ఎస్ విఈఎస్ క్యాంపు 2, డిజిల్ బంకులను జిఎం సెక్యూరిటీ (కార్పొరేట్) లక్ష్మీనారాయణ పరిశీలించినట్లు సింగరేణి యాజమాన్యం ఆ ప్రకటనలో తెలిపింది. జీఎంల వెంట ఏరియా పర్సనల్ మేనేజర్ మారుతీ, ఎస్టేట్ ఆఫీసర్ సాగర్ , ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ పోషమల్లు, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ మురళి మోహన్ , జూనియర్ ఇన్స్పెక్టర్ నారాయణ్ రెడ్డి యాజమాన్యం ప్రకటనలో పేర్కొంది. కాగా, సింగరేణి భూమి అన్యాక్రాంతమైన విషయమై ఆధారాలతో సహా అక్షర దర్బార్ పత్రికలో వరుస కథనాలు వచ్చిన విషయము విధితమే..

లైసెన్స్ రద్దు.. వాహనం సీజ్

- సైలెన్సర్లు మారిస్తే క్రిమినల్ చర్యలు
- ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ
- రోడ్ రోలర్ తో 263 సైలెన్సర్లు ధ్వంసం

అక్షరదర్బార్, వరంగల్ : ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను మార్చివేస్తే వాహనదారుడితోపాటు మార్పు చేసిన మెకానిక్‌పై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ హెచ్చరించారు. వాహనదారుల 3 నెలలు లైసెన్సు రద్దు చేయడంతో పాటు వాహనాన్ని సీజ్ చేస్తామన్నారు. ట్రాఫిక్ పోలీసులు బుధవారం అదాలత్ జంక్షన్ వద్ద అధిక శబ్దం చేసే ద్విచక్రవాహన సైలెన్సర్లను రోడ్ రోలర్‌తో ధ్వంసం చేశారు. సీపీ అంబర్ కిషోర్ ఝా అదేశాల మేరకు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల కంపెనీ సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ల ఏర్పాటుపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఇందులో భాగంగా కొద్ది రోజులుగా ట్రై సిటీ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో ద్విచక్రవాహనాలను గుర్తించి వాటి నుండి మార్పుచేసిన సైలెన్సర్లను తొలగించారు. మరోమారు వినియోగించకుండా 263కు పైగా సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు ధ్వంసంచేశారు. ధ్వంసం చేసిన సైలెన్సర్లలో హనుమకొండకు చెందినవి 120 కాగా కాజీపేట 82, వరంగల్ 61 ఉన్నాయి. కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ, కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణ, సీతారెడ్డి, నాగబాబు, ఎస్సైలు క్రాంతికుమార్, రామారావు తోపాటు ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన 'కోల్డ్' వార్.!

- కాటారం పోలీస్టేషన్ లో తెగిన పంచాయితీ
- శాంతించిన లోకల్ లారీ ఓనర్లు
- తిరిగి రోడ్డెక్కిన బొగ్గు లారీలు

అక్షరదర్బార్, కాటారం: తాడిచర్ల ఓపెన్ కాస్ట్ నుండీ భూపాలపల్లి జెన్కో వరకు బొగ్గు రవాణా కొన్ని రోజులుగా నిలిచిపోయిన విషయం విధితమే. ఎన్నడూ లేని విధంగా ఇన్నేళ్ల తాడిచర్ల ఓపెన్ కాస్ట్ చరిత్రలో బొగ్గు బంద్ అవ్వడం ఇదే మొదటి సారి కాగా సంబంధిత ప్రైవేట్ కంపెనీ, జెన్కో సంస్థ, కాంట్రాక్టర్లు బంద్ పై ఏం చేయాలో తోచక మల్లగుల్లాలు పడ్డారు.దీనిపై అక్షర దర్బార్ వరుస కథనాలు ప్రచురించగా బొగ్గు ఓవర్ లోడ్ రవాణాపై జిల్లా కలెక్టర్ రాహుల్శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేలు ప్రత్యేక దృష్టి సారించి ఓవర్లోడ్ ను బంద్ చేయించారు. మరో వైపు ఓవర్ లోడ్ బంద్ కారణంగా టన్నుకు తమకిచ్చే రేటు సరిపోవట్లేదని రేట్లు పెంచాలంటూ మల్హార్ మండలం లోకల్ లారీ ఓనర్లు స్ట్రైక్ కు పూనుకున్నారు.ఇలా నాలుగు రోజులుగా కాంట్రాక్టర్లు, లోకల్ లారీల ఓనర్ల నడుమ కోల్డ్ వార్ జరుగుతుండగా ఇంకా బొగ్గు రవాణా అంశం కొలిక్కిరాకుండా చర్చలు కొనసాగాయి. దీంతో లక్షల్లో మేర నష్టాలు వాటిల్లగా ఏం చేయలేని స్థితిలో ఇటు ప్రైవేట్ కంపెనీ, అటు జెన్కో సంస్థ అయోమయ పరిస్థితిలో కొట్టుమిట్టాడాయి. మేమేం చేసినా నడస్తుందనే స్థాయి నుండి ఏం చేయలేని దీన స్థితికి దిగజారిన సదరు ప్రైవేట్ కంపెనీ తీరుపై పలువురు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. ఇన్నేళ్లుగా ఇష్టారాజ్యంగా వ్యవహరించిన తీరుతోనే ఈ దుస్థితి వచ్చిందంటూ ప్రజలు మరో కోణంలో చర్చించుకోవడం గమనార్హం.

- కాటారం చేరిన కోల్డ్ పంచాయితీ

కోల్డ్ పై కాంట్రాక్టర్లు, లోకల్ లారీ ఓనర్ల నడుమ నడుస్తున్న కోల్డ్ వార్ ప్రక్రియను పరిష్కరించేందుకు కాటారం పోలీసులు చక్కదిద్దే బాధ్యతను తమపై వేసుకున్నారు. రెండు రోజుల క్రితం కొయ్యూర్ పోలిస్ స్టేషన్ లో ఇరు వర్గాల మధ్య పంచాయితీ పెట్టగా ఇరవై రోజుల పాటు గడువు ఇవ్వాలని అప్పటిలోగా తమ లారీలను నడుపుకుంటామని కాంట్రాక్టర్లు గడువు కోరినట్లు తెలిసింది. ఇందుకు లోకల్ లారీ ఓనర్లు రెండు రోజుల్లోగా తమ సమస్య పరిష్కరించాలని లేనిపక్షంలో బొగ్గు లారీలు నడిచేది లేదని భీష్మించుకున్నట్లు తెలిసింది. అయితే ఇష్యూ సీరియస్ అయ్యేలా ఉండడంతో కాటారం సీఐ నాగార్జునరావు ఆధ్వర్యంలో సోమవారం కాటారం పోలీస్ స్టేషన్ లో మరోసారి కాంట్రాక్టర్లు, లోకల్ లారీ ఓనర్ల భేటి ఏర్పాటుచేసి చర్చలు జరిపారు. ప్రస్తుతం లోకల్ లారీ ఓనర్లకు టన్నుకి రూ.243 ఇస్తుండగా రూ.250 చెల్లిస్తామని కాంట్రాక్టర్లు, లోకల్ ఓనర్ల నడుమ సయోధ్య కుదుర్చగా లోకల్ లారీ ఓనర్లు శాంతి సమ్మెను విరమించారు. ఏదేమైన గత కొన్ని రోజులుగా బొగ్గు ఓవర్ లోడ్ లారీలు బంద్ అవ్వడం ఆ తర్వాత లోకల్ లారీ ఓనర్లు సమ్మెకు దిగడం, నాలుగు రోజులుగా పూర్తిగా బొగ్గు రవాణా నిలిచిపోవడంతో తాడిచర్ల నుండి భూపాలపల్లి వరకు గల ప్రధాన రహదారులు వెలితిగా దర్శనమివ్వగా శుభపరిణామమే అంటూ రహదారి వెంట ప్రజానికం ఆనందం వ్యక్తం చేశారు.కాగా సమ్మె విరమణ తర్వాత బొగ్గు లారీలు రోడ్డెక్కడంతో ఏ మేర నిబంధనలు ప్రకారం నడుస్తాయో వేచి చూడాల్సిన అవసరం అందరికీ ఎంతైనా ఉంది.